జాతీయ ఇందన పొదుపు దినోత్సవం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ఇందనాల వృధాను అరికట్టి, ఇందన పొదుపు కోసం వినూత్న కార్యక్రమాలు చేపట్టాలని యువజన సర్వీసుల శాఖ ముఖ్య కార్యనిర్వ హణధికారి శ్రీనివాస రావు పేర్కొన్నారు. పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ సెట్నెల్ సంయుక్త ఆధ్వర్యం లో శనివారం నెల్లూరు లోని ఆదిత్య కళాశాల నందు జాతీయ పొదుపు దినోత్సవం సందర్భంగా వ్యాసరచన పోటీ నిర్వహించి, పోటీలో గెలుపొందిన విజేతలు వై.సురేఖ(ప్రధమ) పి. మమత(ద్వితీయ)కె. జోష్న(తృతీయ) బహు మతులను అందజే శారు. ఈసంద ర్భంగా అసిస్టెంట్ మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ పూర్ణచంద్ర రావు మాట్లాడుతూ 'ఇందనం పొదుపు చేస్తే -ఇందనాన్ని ఉత్పత్తి చేసినట్లే' అనేది నినాదంగా పెట్టుకొని ఎలక్ట్రిసిటీ, పెట్రోలు, బొగ్గు మొదలైన వాటిని పొదుపుగా వాడాలని కోరారు. ఈకార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు కె.మురళీ మోహన్ రాజు, విశ్రాంత డిప్యూటీ లేబర్ కమీషనర్ రాచపాలెం రఘు, ఎస్.వి.రమేష్ బాబు, కె.కృష్ణారెడ్డి, డాక్టర్ చీదరాల చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు

నెల్లూరు జిల్లా

ఆదివారం 15 డిసెంబరు, 2024. 4 పేజీలు

వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో

మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి: ఎమ్మెల్యే

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు:జిల్లాలో నిరుద్యోగ సమస్యకు పరిష్కారంగా వి.పి.ఆర్ ఫౌండేషన్ ఆధ్వ ర్యంలో నెల్లూరులోని కనుపర్తి పాడులో ఉన్న వి.పి.ఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో మరో మెగా జాబ్ మేళాను నిర్వహి స్తున్నట్లు కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి తెలిపారు. వీపిఆర్ నివాసంలో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశం మాట్లాడుతూ జిల్లాలోని యువత జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని ఆమె ఆకాంక్షించారు. ఇటీవల 3 నెలల క్రితం విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహించగా దాదాపు5 వేలమంది యువత పాల్గొన్నారు. వారిలో దాదాపు 1000 మంది నిరుద్యోగ యువకులు ఉద్యోగ ఉపాధి అవకాశాలు దక్కించుకున్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహిస్తామని మాట ఇచ్చామని. ఇచ్చిన మాట మేరకు మెగా జాబ్ మేళా నిర్వహించేందుకు సిద్ధమయ్యామన్నారు. దాదాపు 10 వేలమందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు పెట్టుకున్నామన్నారు. పేద ప్రజలకు సేవ చేయడంతో పాటు ఆధ్యాత్మికంగా పరంగా వీపీఆర్ ఫౌండేషన్ చేస్తున్న సేవలు ఎనలేమని తెలుగుదేశం పార్టీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పేర్కొన్నారు. నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలన్న లక్ష్యంతో జాబ్ మేళాను నిర్వహించడం ఎంతో అభినందనీయమన్నారు. గతంలో ఎంపీలుగా ఉన్నవారు ఏ రోజు ప్రజలకు కనిపించేవారు కాదని చుట్టపు చూపుగా నెల్లూరులో కు వచ్చే వారన్నారు. నేడు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి దంపతులు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజలకు నిరంతరం సేవ చేస్తున్నారన్నారు. ఆదివారం విపిఆర్ కన్వర్షన్ హాల్లో నిర్వహించే జాబ్ మేళాను నెల్లూరు జిల్లా ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు

15శాతం వృద్ధి రేటు లక్ష్యంతో జిల్లా అభివృద్ధి ప్రణాళిక : కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: 2029 నాటికి 15శాతం వృద్ధి రేటు లక్ష్యంతో ప్రస్తుత జిడిడిపి ?61,664 కోట్ల నుంచి ?1,31,180 కోట్లకు చేరుకునేందుకు జిల్లా అభివృద్ధి ప్రణాళిక రచించినట్టు జిల్లా కలెక్టర్ ఆనంద్ తెలిపారు. శుక్రవారం విజయవాడలో జరిగిన స్వర్ణాంధ్ర విజన్ 2047 డాక్యుమెంట్ విడుదలలో భాగంగా నెల్లూరు జిల్లాకు సంబంధించి జిల్లా అభివృద్ధి ప్రణాళిక విడుదల చేశారు. జిల్లా లోని కృష్ణపట్నం పోర్ట్ 12 బర్తలతో దేశం లోనే తొలి గ్రీన్ ఫీల్డ్ పోర్ట్‌గా జూలై 2008లో వాణిజ్య కార్యకలాపాలు ప్రారంభించిందన్నారు. అలాగే 3,700 కోట్ల అంచనాతో 4 బర్త్‌ల డీప్-సీ పోర్ట్‌గా రామాయపట్నం పోర్ట్ నిర్మాణం శరవేగంగా జరుగుతుందన్నారు. అదేవిధంగా జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ ద్వారా 25,000 మందికి ఉపాధి లభిస్తుందన్నారు. అదేవిధంగా ప్రాథమిక రంగమైన వ్యవసాయంలో 73,116 హెక్టార్ల సాగు చేయదగిన భూమిని 5 ఏళ్లలో సాగులోకి తేవడం, పప్పు పంటల విస్తీర్ణం 12,740 హెక్టార్ల నుంచి 22,499 హెక్టార్లకు పెంచడం లక్ష్యమన్నారు. అదేవిధంగా ఎఫ్‌పీవోలు, ఈ-మార్కెట్లు ఈ-కామర్స్ ప్లాట్‌ఫారాలను అభివృద్ధి చేయడం, ఎమ్‌జిఎన్‌ఆర్‌ఈజీఎస్ సదుపాయాలను సమీకరించి పశువుల షెడ్లు నిర్మించడం, మేత ఉత్పత్తి పెంచుతామన్నారు. అలాగే మైక్రో ఇరిగేషన్ క్రింద 10,395 హెక్టార్ల నుంచి 18,178 హెక్టార్లకు విస్తరించడం, ప్రతి పంటలో వార్షికంగా 15% వృద్ధి సాధించటం, ఈ-మార్కెట్లు అభివృద్ధి చేసి రిటైల్ షాపులు, గోదాములు, వెజిటబుల్ మార్కెట్లు నెలకొల్పడం లక్ష్యమని తెలిపారు. పరిశ్రమల రంగం అభివృద్ధిలో భాగంగా మెగా, మైక్రో, చిన్న సంస్థల సంఖ్య 11,992 నుంచి 24,004కి పెంచడం, పోర్ట్ ఆధారిత పరిశ్రమల కోసం భూబ్యాంకుల అభివృద్ధి చేయడం, గార్మెంట్, చెక్క పరికరాలువంటి క్లస్టర్లను ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా సేవల రంగంలలో 2047 నాటికి అత్యుత్తమ ఆరోగ్య సేవలను అందించటం, శిశుమరణ రేటు తగ్గించడం,పోషణ లోపం తగ్గించడం లక్ష్య మన్నారు. అన్ని టూరిస్ట్ ప్రదేశాలను డిజిటల్ రిపాజిటరీగా అభివృద్ధి చేయడం, సర్వేపల్లి ట్యాంక్, మైపాడు బీచ్‌లలో వాటర్ స్పోర్ట్స్ ప్రారంభిస్తామన్నారు. 100శాతం అక్షరాస్యత లక్ష్యంతో 1.5 లక్షల మందికి ఒకసంవత్సరంలో శిక్షణ ఇవ్వనున్నామన్నారు.

కలెక్టర్‌తో టిడ్కో చైర్మన్ భేటీ

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: ఏపీ టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్ కలెక్టర్ ఓ ఆనంద్ తో పూర్తయిన టిడ్కో ఇళ్ల లో నివాసయోగ్యమైన వసతులు కల్పించి లబ్దిదారులు తమ నివాసాలకు రంపించే ఏర్పాట్ల విషయమై చర్చించారు. ఇల్లు లేని పేదలు ఉండకూడదని నిర్మించిన నాణ్యమైన ఇళ్ళ నివాసానికి వారు రాకపోవడం గురించి సుదీర్ఘ చర్చ జరిపారు. ముందుగా టిట్కో హౌసెస్ దగ్గర జరుగుతున్న అసాంఘీక కార్యక్రమాల కట్టడి చేయాలని, అల్లిపురం వద్ద అతిపెద్ద ట్యాంకర్ నిర్మించినప్పటికీ నీటి వసతి సరిగా అందించలేకపోవడం, మున్సిపల్ సిబ్బంది కొరత వంటి సమస్యలను పరిష్కరించి, ప్రభుత్వం తరపున నిధులు విడిపించి మిగిలిన పనులు పూర్తి చేసి స్వచ్ఛందంగా ప్రజలు వచ్చే ఏర్పాట్లు విషయం చర్చించారు. ఈ కార్యక్రమం లో జనసేన నాయకులు నూనె మల్లికార్జున యాదవ్, కిషోర్ గునుకుల, జిల్లా పార్టీ ఆఫీస్ ఇంచార్జ్ జమీర్, రిషికేష్ యాదవ్,శరత్,ప్రశాంత్ గౌడ్ తదితరులు ఉన్నారు.

ఘనంగా శివుని విగ్రహ ఆవిష్కరణ

విశాలాంధ్ర - మనుబోలు: మండల కేంద్రమైన మనుబోలు స్మశానంలో బొమ్మిరెడ్డి పార్టీశ్వర్ రెడ్డి మూడున్నర లక్ష సొంత నిధులతో పరమశివుని విగ్రహాన్ని ఏర్పాటు చేసి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి విగ్రహ ఆవిష్కరణ చేశారు పార్టీలకతీతంగా ఈ కార్యక్రమానికి నాయకులు పాల్గొన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ స్మశానంలో శివుని విగ్రహం ప్రతిష్టకు సహకరించిన గ్రామస్తులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గతంలో స్వర్గధామం నిర్మించామని అప్పుడే శివుని విగ్రహం ఏర్పాటు చేయాలని అనుకున్నామని కానీ కొన్ని కారణాల వలన ఇప్పుడు ప్రారంభించాల్సి వచ్చిందని అన్నారు. ఏది ఏమైనా ఈ దైవ కార్యక్రమానికి పెద్ద ఎత్తున ప్రజలు తరలి రావడం గర్వకారణం అన్నారు. దండు శేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఈ స్మశానంలో బొమ్మిరెడ్డి వెంక రెడ్డి అనేక సేవా కార్యక్రమాలు చేశారని ఆయన అడుగుజాడల్లో ఆయన మనవాళ్ళు బొమ్మ రెడ్డి పార్ధీశ్వర్ రెడ్డి చైతన్య రెడ్డి నిలవడం సంతోషకరమన్నారు. ఆ శివుని విగ్రహం సన్నిధి స్మశానంలో ఏర్పాటు చేయాలన్న ఆలోచన రావడం గొప్ప శుభకార్యంగా చెప్పుకోవచ్చు అని అన్నారు. ఏర్పాటు చేసిన బొమ్మిరెడ్డి పార్థు రెడ్డి కు ప్రశంసలతో ముంచేత్తారు. గతంలో స్వర్గధామం ఈ స్మశానంలో ఏర్పాటు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. దేవుడి సన్నిధిలో ఈ కార్యక్రమంలో పాలుపంచుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో చేరెడ్డి రామిరెడ్డి, మనుబోలు ఉప సర్పంచ్ కడివేటి చంద్రశేఖర్ రెడ్డి, భాస్కర్ గౌడ్, బొమ్మిరెడ్డి మధు రెడ్డి, చైతన్య రెడ్డి, సాయి మోహన్ రెడ్డి, పద్మనాభ రెడ్డి, ముంగర రవీందర్ రెడ్డి, అనమాల ప్రభాకర్ రెడ్డి, దువ్వూరు సుధాకర్ రెడ్డి, పెద్ద ఎత్తున బొమ్మిరెడ్డి అనుచరులు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మ బలిదానం చేసిన పొట్టి శ్రీరాములు

- నేడు అమరజీవి వర్ధంతి



విశాలాంధ్ర- కొండాపురం: ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి ఆత్మబలిదానం చేసిన పొట్టి శ్రీరాములు ఖ్యాతి అజరామరం. ఆయన వర్ధంతి డిసెంబర్ 15. ఈ నేపథ్యంలో సీనియర్ ఉపాధ్యాయుడు చల్లా చంద్రశేఖర్ రెడ్డి పొట్టి శ్రీరాములు జీవిత విశేషాలు ఇలా తెలియజేస్తున్నారు. 1901 మార్చి 16న జన్మించిన పొట్టి శ్రీరాములు స్వస్థలం ప్రకాశం జిల్లా పడమటి పల్లి. ఆయన 1938లో సోదరుడు పొట్టి రంగయ్యతో కలిసి బోగోలు మండలం జువ్వలదిన్నె గ్రామంలో నివసించి అనేక సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆ గ్రామంలో అమరజీవి స్మారక భవనం కూడా ఏర్పాటు కాబడి ఉంది. శానిటరీ ఇంజనీరింగ్ చదివిన పొట్టి శ్రీరాములు కొన్నాళ్లపాటు రైల్వేలో ఉద్యోగం చేశారు. తర్వాత ఉద్యోగానికి రాజీనామా చేసి స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొనేందుకు సబర్మతి ఆశ్రమంలో చేరారు. మహాత్మా గాంధీకి ప్రియ శిష్యుల్లో ఒకరిగా గుర్తింపు పొందారు. ఉద్యమాలలో పాల్గొని జైలు శిక్ష అనుభవించారు. ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం అక్టోబర్ 19, 1952 మద్రాసులోని బులుసు సాంబమూర్తి ఇంటి నందు ఆమరణ నిరాహార దీక్ష ప్రారంభించారు. 58 రోజులు దీక్ష కొనసాగించి డిసెంబర్ 15న ఆశయ సాధనలో ప్రాణాలర్పించారు. తదనంతరం జరిగిన పరిణామాలతో 1953 అక్టోబర్ 1న కర్నూలు రాజధానిగా ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పడింది. జూన్ 4, 2008న నెల్లూరు జిల్లాకు శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాగా పేరు మార్చారు. సత్యం, అహింస , హరిజనోద్ధరణ ఆశయ సాధన తో జీవించిన పొట్టి శ్రీరాములు త్యాగాలను జనులు మరుస్తున్నారు. ఆయన ఆశయాలను, త్యాగాలను మరుగున పడేస్తున్నారు. ఆయన వర్ధంతి వేళ ఆయన త్యాగాలను స్మరించుకోవడం ప్రతి తెలుగువారి కర్తవ్యం.

గానుగ పెంట సాగునీటి ఎన్నికల్లో ఉద్రిక్తత

విశాలాంధ్ర-కొండాపురం: మండలంలోని గానుగ పెంట సాగునీటి సంఘం ఎన్నికలలో ఉద్రిక్తతకు అధికారులకు ఏకపక్షంగా నిర్వహిస్తున్నట్లు నిరసన వ్యక్తం చేశారు. అలాగే పోలింగ్ కేంద్ర వద్ద బయట నుంచి ఆందోళన చేశారు. గ్రామంలో ఆరు టీ సీ ల కు 170 ఓట్లు ఉండగా 15 ఓట్లు ఉన్న వ్యక్తికి అధికారులు ఏకపక్షంగా ఎన్నిక చేస్తారని అధికారులను ఓటర్లు నిలదీశారు. అనంతరం మాజీ సర్పంచ్ నర్రవాళ్ళ వెంకటేశ్వర్లు సంగీత మల్లికార్జున మాట్లాడుతూ నామినేషన్ పత్రంపై వీఆర్వో సంతకం పెట్టిన తిరస్కరించారని తాసిల్దార్ కౌంటర్ సైన్ పెట్టాలని ఎన్నికల అధికారులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓటర్లు పోలింగ్ కేంద్రం వద్ద తాసిల్దార్ రావాలని ధర్నా చేశారు. అలాగే సాగునీటి ఎన్నికలలో తమకు అన్యాయం జరిగిందని తాసిల్దార్, ఎన్నికల అధికారులపై కోర్టుకెళ్తామని తెలియజేశారు.

వివాహ వేడుకల్లో బుర్ర మధుసూదన్ యాదవ్

విశాలాంధ్ర-గుడ్లూరు: స్థానిక గుడ్లూరులోని వైస్ ఎంపీపీ మోరబోయిన శ్రీరాములు బావమరిది పాపన బోయిన వెంకటేష్ వారి వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను బుర్రా మధుసూదన్ యాదవ్ ఆశీర్వదించారు. అనంతరం గుడ్లూరు మండలం పొట్లూరు గ్రామంలో అనారోగ్యం కారణంగా బాధపడుతున్న వైయస్సార్సీపి కార్యకర్త చలంచర్ల శ్రీనివాసులును పరామర్శించిన బుర్రా మధుసూదన్ మరియు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

మన్విత రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన బుర్రా

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ :నెల్లూరు జిల్లా,కందుకూరు నియోజకవర్గం, గుడ్లూరు గ్రామ సోషల్ మీడియా కార్యకర్త మన్వితరెడ్డిపై కూటమి ప్రభుత్వం తప్పుడు కేసులు నమోదు చేసి వేధిస్తుంది.ఈ విషయం పట్ల స్పందించిన వైఎస్ ఆర్సిపి రాష్ట్ర అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి ఆ కుటుంబానికి అండగా ఒక లక్ష రూపాయలు చెక్కును పంపించడం జరిగినది.ఈ చెక్కును నియోజకవర్గ పార్టీ ఇన్చార్జి బుర్రా మదుసూధన్ యాదవ్ మన్విత రెడ్డి తండ్రి అంజిరెడ్డిని కలసి చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న అమలు చేసిన సంక్షేమ అభివృద్ధి ప్రజలకు చేరాలన్న లక్ష్యంతో సోషల్ మీడియా కార్యకర్తగా పనిచేసిన మన్వీత్‌రెడ్డిపై తప్పుడు ఆరోపణలతో కేసులు పెడుతున్న కూటమి ప్రభుత్వం విధానం బాగాలేదని అన్నారు. జగనన్న కార్యకర్తలకు భరోసా ఇచ్చి వారి కుటుంబ సభ్యులను పరామర్శించమని తెలియజేసినందున నేను ఈరోజు జగనన్న ప్రతినిధిగా మీ ముందుకు వచ్చానని మీ కుటుంబానికి తోడు నీడగా పార్టీ,జగనన్న,నేను ఉంటామని బుర్రా మధుసూదన్ యాదవ్ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గుడ్లూరు మండల పార్టీ ప్రెసిడెంట్ కాపులూరి కృష్ణ, సీనియర్ నాయకులు మాధవరెడ్డి,రమేష్, బిల్లా రమణయ్య, సురేషు, పార్టీ నాయకులు తోకల కొండయ్య, పాశం కొండయ్య, గణేశం గంగిరెడ్డి, చీమల వెంకట రాజా,ముప్పవరపు కిషోర్, షేక్ రహీమ్ తదితరులు పాల్గొన్నారు.

హామీలను మంత్రి లోకేష్ నెరవేర్చాలి

విశాలాంధ్ర-నెల్లూరు టౌన్: విద్యార్థుల సమస్యలు పరిష్కరిస్తానని, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలని, ఏబీవీపీ నెల్లూరు జిల్లా కన్వీనర్ రాహుల్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో విద్యారంగ సమస్యలు తాండవిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో నిర్వహించిన పాదయాత్రలో విద్యార్థులకు అనేక హామీలను ఇచ్చి, ప్రస్తుతం హామీలను నీరు కార్చడం ఎంతవరకు సబబుని ప్రశ్నించారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే జీవో నెంబర్ 77 ని రద్దు చేస్తామని ఆయన పాదయాత్రలో హామీ ఇచ్చారని తెలిపారు. సుమారు కూటమి ప్రభుత్వం ఏర్పడి 5 నెలల గడిచినప్పటికీ ఆ జీవోను రద్దు చేయలేదని తెలిపారు. అలాగే పెండింగ్ లో ఉన్న సుమారు రూ.6,500 కోట్ల ఫీజు బకాయిలను విద్యార్థులకు విడుదల చేస్తామని చెప్పారని తెలిపారు. ఆ బకాయిలను విడుదల చేయకపోవడం ప్రభుత్వ ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. విద్యారంగ సమస్యలను మంత్రి నారా లోకేష్ దృష్టి సారించి పరిష్కరించాలని కోరారు. లేనిపక్షంలో విద్యారంగ సమస్యల పరిష్కారానికి నిరసన కార్యక్రమాలను చేస్తామని తెలిపారు.

సిఎం దృష్టికి కాంట్రాక్ట్ లెక్చరర్ల రెగ్యులరైజేషన్ పెండింగ్ అంశం

కాంట్రాక్ట్ లెక్చరర్స్ జేఏసి ఆధ్వర్యంలో సీఎం చంద్రబాబు నాయుడు కి వినతి పత్రం

విశాలాంధ్ర-నెల్లూరు టౌన్ : రాష్ట్రంలో ప్రభుత్వ జూనియర్, డిగ్రీ మరియు పాలిటెక్నిక్ కళాశాలల్లోని కాంట్రాక్ట్ లెక్చరర్ల సర్వీస్ రెగ్యులరైజేషన్ పెండింగ్ అంశంపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని శనివారం మంగళగిరిలోని టిడిపి రాష్ట్ర పార్టీ కేంద్ర కార్యాలయంలో కాంట్రాక్ట్ లెక్చరర్ల జెఏసి చైర్మన్ కుమ్మరకుంట సురేశ్, కో- చైర్మన్ కల్లూరి శ్రీనివాస్ కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రికి సమస్యలు నివేదించారు.వారు మాట్లాడుతూ యాక్ట్ 30/2023 ను అనుసరించి జీవో 114 అమలు నేపథ్యంలో కాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ ప్రక్రియ కొంతమేరకు పూర్తయిందని, నిలిచియిన రెగ్యులరైజేషన్ తిరిగి ప్రారంభించి ప్రభుత్వ జూనియర్, డిగ్రీ మరియు పాలిటెక్నిక్ కళాశాలలో పనిచేసే కాంట్రాక్ట్ లెక్చరర్లను పర్మినెంట్ చేయాలని సి.ఎం దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా 2018 లో కాంట్రాక్ట్ లెక్చరర్లకు 12 నెలల వేతనం ఇవ్వాలని ఉత్తర్వులు ఇవ్వడం జరిగిందని, ఈ నేపథ్యంలో అప్పట్నుంచి 12 నెలల వేతనం పొందడం జరిగిందని, కానీ 2023-24 సంవత్సరానికి సంబంధించి పనిచేసిన 'మే' నెల వేతనం పెండింగులో ఉందని పరిష్కరించాలని కోరారు.ప్రభుత్వ ఉద్యోగుల వలె కాంట్రాక్ట్ లెక్చరర్ల ఉద్యోగ విరమణ వయసును కూడా 62 ఏళ్లకు పెంచడానికి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చొరవతో దస్త్రం రూపొందిందని, దీనిని కూడా పరిష్కరించాలని కోరారు.సీఎం స్పందిస్తూ కాంట్రాక్ట్ లెక్చరర్ల రెగ్యులరైజేషన్ పెండింగ్ అంశంపై పరిశీలించి తగు న్యాయం చేస్తానని, 2024 మే నెల వేతనం సమస్య, 62 ఏళ్లకు సర్వీసు పొడిగింపు సమస్యను కూడా పరిష్కరిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారు.సమస్యల పరిష్కారానికి సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి కృతజ్ఞతలు తెలిపారు.

ఔను... వాళ్ళిద్దరూ కలిశారు ?

విశాలాంధ్ర-మనుబోలు: మనుబోలు మండలం వెంకన్నపాలెం గ్రామంలో సాగునీటి ఎన్నికల సందర్భంగా హర్షవర్ధన్ రెడ్డి, అడపాల శివకుమార్ రెడ్డి కలవడం గ్రామంలో సంచలనం రేపింది. అవును వాళ్ళిద్దరూ కలిసారంటూ మండల వ్యాప్తంగా చర్చి సాగింది.మనుబోలు మండలం వెంకన్నపాలెం గ్రామంలో తూర్పు పడమరగా ఉన్న హర్షవర్ధన్ రెడ్డి అడపాల శివకుమార్ రెడ్డి కలిశారు. గత సార్వత్రిక ఎన్నికల్లో తూర్పు పడమరగా ఉన్న వీరిద్దరూ కలవడం గ్రామంలో సంచలనంగా మారింది, నీటి సంఘం ఎన్నికల దృష్ట కలవిడి వాతావరణం కనబడింది రాబోయే రోజుల్లో అభివృద్ధిపై ప్రజల కొరకు పోరాటం చేసేందుకు సిద్ధమవు తున్నామని తెలిపారు. ఇదిలా ఉండగా గత ఎన్నికలకు ముందు అడపాల శివకుమార్ రెడ్డి టిడిపి కండువా కప్పుకున్న విషయం అందరికీ తెలిసిందే.

సిరిపురం సాగునీటి సంఘం అధ్యక్షుడిగా

ఏకగ్రీవంగా ఎన్నికైన కొత్తపల్లి పెంచల ప్రసాద్

వైస్ ప్రెసిడెంట్ గా పేపల అజయ్ కుమార్

విశాలాంధ్ర- కావలి రూరల్: కావలి మండలం సిరిపురం చెరువు సాగునీటి సంఘం అధ్యక్షుడిగా కొత్తపల్లి పెంచల ప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శనివారం జరిగిన సాగునీటి సంఘం ఎన్నికల్లో కూటమి అభ్యర్థులుగా నామినేషన్ వేసిన కొత్తపల్లి పెంచల ప్రసాద్ అధ్యక్షుడిగా, వైస్ ప్రెసిడెంట్ గా పేపాల అజయ్ కుమార్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఏకగ్రీవంగా ఎన్నికైన అభ్యర్థులు ఈ సందర్భంగా కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

నీటి సంఘం ఎన్నికల్లో వెంకటరమణయ్య విజయం

విశాలాంధ్ర -అనంత సాగరం : అనంతసాగరం మండలం లక్కరాజు పల్లి గ్రామ నీటి సంఘం సొసైటీ ఎన్నికల్లో కమ్మ వెంకట రమణయ్య ప్యానల్ అభ్యర్థులు ఏకగ్రీవంగా విజయం సాధించారు. ఈ సందర్భంగా కమ్మ వెంకటరమణయ్య ప్యానల్ 6 మంది విజయం సాధించగా ప్రత్యర్థి నాయకులు ఘోరంగా ఓడిపోయారు. గెలిచిన అభ్యర్థులకు నెల్లూరు పార్లమెంట్ తెలుగు యువత కార్యనిర్వాహకులు కమ్మ ప్రభాకర్ నాయుడు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన, బిజెపి, తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా నీటి సంఘాల ఎన్నికలు

నీటి సంఘ అధ్యక్షులుగా పచ్చిపాల రామిరెడ్డి,

ఉపాధ్యక్షులుగా పొన్నూరు అశోక్

విశాలాంధ్ర:-మనుబోలు: మనుబోలు లో శనివారం నీటివినియోగదారుల సంఘ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించారు. ఎంపీడీవో జలజాక్షి సమక్షంలో మనుబోలు శనివారం నీటి వినియోగదారుల సంఘం ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. మండల కేంద్రమైన మనుబోలు నీటి వినియోగదారుల సంగం లోఆరు టీసీలు ఏకగ్రీవం అయ్యాయి.స్థానిక తెలుగుదేశం పార్టీ నేత తిరుపతి పార్లమెంటు కార్యదర్శి పచ్చిపాల రామిరెడ్డి. నీటి సంఘం అధ్యక్షులుగా ఎన్నుకొని ఎంపీడీవో జలజాక్షి డిక్లరేషన్ అందజేశారు. ఉపాధ్యక్షులుగా పొన్నూరు అశోక్‌ట చెర్లోపల్లి ఊడిక్లరేషన్ అందజేశారు.. ఇక్కడ నీటి వినియోగదారుల సంఘ టిసిలకు ఎవరు పోటీకి దిగలేదు. ఫలితంగా ఆరు టిసులను ఏకగ్రీవంమయ్యాయి.. మనుబోలు నీటి వినియోగదారుల. జనసేన పార్టీ నుండి ఒక టీసీ కి మెకానిక్ మహేష్ ఎన్ని కయారు.టీ.సి మెంబర్లుగాచింతల వెంకటేశ్వర్లు.ఇసనాక మహేష్ రెడ్డి. %జష్ట్ర%.వెంకటరమణమ్మ. పెనుబాక మహేష్.జనసేన అధ్యక్ష కార్యదర్శులు పెనుబాక ప్రసాద్ ఎస్కే కరిముల్లా సమక్షంలో మహేష్ను రంగాల్లోకి దించారు. మనుబోలు హైస్కూల్లో మనుబోలు నీటి తీరువా ఎన్నికలుప్రశాంతంగా జరిగాయి.తనను మనుబోలు నీటి సంఘం అధ్యక్షులుగా ఎన్నుకున్న టిసి మెంబర్లకు కొత్తగా ఎన్నికైన పచ్చిపాల రామిరెడ్డి కృతజ్ఞతలు చెప్పారు.సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆశీస్సులతో మనుబోలులో రైతులకు సేవ చేసే భాగ్యం కలిగిందని ఆయన మీడియాకు చెప్పారు. ఉపాధ్యక్షులు పొన్నూరు అశోక్ మాట్లాడుతూ సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి దీవెనలతో తాను నీటి సంఘం ఉపాధ్యక్షులు ఎన్ని కావడం సంతోషంగా ఉందన్నారు.తమ గ్రామ తెలుగుదేశం పార్టీ నేత కలికి వేణుగోపాల్ రెడ్డి సహకారాలతో తనకు ఈ పదవి దక్కిందని అలాగే గ్రామ టీసీలకు రైతులకు అశోక్ కృతజ్ఞతలు తెలిపారు. మనుబోలు నీటి వినియోగదారుల సంఘ అధ్యక్షులుగా తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంట్ కార్యదర్శి పచ్చిపాల రామిరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలుగుదేశం పార్టీ నేత రైతు కార్యదర్శి రాయపాటి కిరణ్ కుమార్ ఆనందం వ్యక్తం చేశారు. సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ పూర్వ వైభవానికి వచ్చిందని పేర్కొన్నారు. మనుబోలు నీటి సంఘ అధ్యక్షులుగా ఎన్నికైన తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంటు కార్యదర్శి పచ్చిపాల రామిరెడ్డిని పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు స్నేహితులు. అభినందనలతో ముంచేత్తారు.స్థానిక హై స్కూల్ లో శనివారం సాయంత్రం డిక్లరేషన్ అందుకున్న పచ్చిపాల రామిరెడ్డిని స్నేహితులు పార్టీ నాయకులు పూల మాలలు వేసి శుభాకాంక్షలు చెప్పారు.

సాగునీటి సంఘాల ఎన్నికల్లో ఫలించిన కాకర్ల వ్యూహం

ఉదయగిరి నియోజకవర్గంలో 150 సాగునీటి సంఘాలు ఎన్నిక ఏకగ్రీవం

టిడిపి జనసేన బిజెపి, ఉమ్మడి ప్రభుత్వంలో దాదాపు పదవులలో కొలువుదీరిన వెయ్యి మంది.

విశాలాంధ్ర- కొండాపురం: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సాగునీటి సంఘాల ఎన్నికల్లో ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ వ్యూహం ఫలించింది. తొలి అడుగులోనే ఉదయగిరి కోటపై తెలుగుదేశం జెండా ఎగరవేసి రికార్డు సృష్టించిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్, రెండవ అడుగులో కూడా అదే జోరు కొనసాగించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి నాయకులతో గత మూడు రోజులుగా సమాయత్తమై ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నియోజకవర్గంలోని సుమారు 150 సాగునీటి సంఘాలకు ఏకగ్రీవంగా అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, టిసి మెంబర్లను కైవసం చేసుకోవడం జరిగింది. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడం పట్ల ఇటు అధికారులు అటు నాయకులు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ కి పెద్ద ఎత్తున అభినందనలు తెలియజేస్తున్నారు. దాదాపు 1000 మందికి పైగా ఉమ్మడి ప్రభుత్వంలో నాయకులు కార్యకర్తలు పదవులలో కొలువు దీరారు.కొత్తగా ఎన్నికైన వారు మా పై నమ్మకంతో గురుతర బాధ్యతను అప్పగించిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్ కి కృతజ్ఞతలు తెలియజేస్తూ పదవికి వన్నెతెస్తూ చెరువులు మరియు పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామని ఘంటా పదంగా తెలియజేస్తున్నారు.

ముద్దుమూడి నీటి వినియోగదారుల సంఘం

అధ్యక్షులుగా వద్దినేని, ఉపాధ్యక్షులుగా రమేష్

విశాలాంధ్ర-మనుబోలు: మండలంలోని ముద్దుమూడి మీడియం నీటి వినియోగదారుల సంఘం ఎన్నికలు శనివారం ముద్దుమూడి ప్రాథమిక పాఠశాలలో ప్రశాంతంగా జరిగాయి. ముద్దుమూడి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నేత వద్దినేని మస్తాన్ నాయుడు అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా రమేష్ ని ఏకగ్రీవంగా ప్రకటించారు. ముద్దుమూడి నీటి వినియోగదారుల సంఘ 12 టీసీల ఏకగ్రీవంగా ఎన్నికల జరిగాయి. ఎస్సైశివ రాకేష్ సమక్షంలో ప్రశాంతంగా ఎన్నికల ముగిశాయి. సభ్యులు దొడ్డపనేని రామానాయుడు, దేశ రెడ్డి రఘురామయ్య, దేగ సీనయ్య, ఢిల్లీ బాబు, నల్లపనేని శ్రీనివాసులు, బొదవరపు నాగరాజు, వడ్లమూడి హరిబాబు ,ఎన్నికైనట్లు ఈవో ప్రకటించారు. ఈ సందర్భంగా ముద్దుమూడి నీటి వినియోగదారుల సంఘ అధ్యక్షులు మస్తాన్ నాయుడు మాట్లాడుతూ సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆశీస్సులతో తాను ఏకగ్రీవంగా అధ్యక్షులు అయినందుకు ప్రత్యేకంగా ఆయనకు ధన్యవాదాలు తెలిపారు. అలాగే తన ఎన్నుకున్న సభ్యులు కూడా కృతజ్ఞతలు చెప్పారు. ముద్దుమూడి నీటి వినియోగదారుల సంఘ పరిధిలో రైతులకు సేవ చేసే భాగ్యం కలిగిందని పేర్కొన్నారు.

ముసునూరు పెద్ద చెరువు అధ్యక్షుడిగా ఉప్పు వెంకటస్వామి

వైస్ ప్రెసిడెంట్ గా వెంకటరమణయ్య

విశాలాంధ్ర- కావలి: కావలి మండలం సాగునీటి సంఘం ఎలక్షన్లో ముసునూరు పెద్ద చెరువు అధ్యక్షుడిగా ఉప్పు వెంకటస్వామిని, వైస్ ప్రెసిడెంట్ పూసిన వెంకట రమణయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొనడం జరిగింది. ఈ సాగునీటి సంఘం ఎలక్షన్లలో అందర్నీ సమీకరించి విజయాన్ని అందించడంలో కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి కృషి చేశారని వారు ఆనందం వ్యక్తం చేశారు.

అంకభూపాలాపురంలో సంఘం ఎన్నికలు ఏకగ్రీవం

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: వలేటివారిపాలెం మండలంలోని అంక భూపాల పురం గ్రామంలో సాగునీటి వినియోగదారుల సంఘం ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. చైర్మన్‌గా పెగడ మాల్యాద్రి వైస్ చైర్మన్‌గా బోడా పెద్ద బాల కొండమ్మలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. టీ సీ మెంబర్లుగా పెగడ పెద్ద మాలకొండయ్య పెగడ పెద్ద మాల్యాద్రి పెగడ ఆదినారాయణ పంది వరలక్ష్మమ్మ నియమితులు అయ్యారు. ఈ కార్యక్రమంలో అంక భూపాలపురం తెలుగుదేశం పార్టీ నాయకులు పెగడ మోహన్ కుమార్ చెంచు శ్రీనివాసులు, పంది లక్ష్మీ నారాయణ,ప్రగడ తిరుపాలు, చిన బ్రాహ్మారెడ్డి,బక్కమంతల మాలాద్రి,మంగి సురేష్ పిన్నికి శివయ్య మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మాలల మహాగర్జనను జయప్రదం చేయండి

విశాలాంధ్ర -కావలి: ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ అఖిల భారత మాల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో పిలుపునిచ్చిన హలోమాల.. చలో గుంటూరు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మాల ఉద్యోగుల సంఘం, మాల మహానాడు జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. పట్టణంలోని స్థానిక జర్నలిస్టు క్లబ్ నందు మాల మహానాడు, మాల ఉద్యోగ సంఘం నాయకులు మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాలల మహా గర్జన పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం మాల మహానాడు కావలి డివిజన్ అధ్యక్షులు ఎల్లంటి వెంకటేశ్వర్లు , సెక్రెటరీ మేడికొండ సుకుమార్ ,మాల ఉద్యోగుల సంఘ కావలి డివిజన్ అధ్యక్షులు పి జయప్రకాష్ జాయింట్ సెక్రెటరీ ఎం ఆనందరావులు మాట్లాడారు.

ప్రశాంతంగా సాగునీటి సంఘాల ఎన్నికలు

విశాలాంధ్ర - మర్రిపాడు: మండలంలో సాగునీటి సంఘాల ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. మండల వ్యాప్తంగా 16 సాగునీటి సంఘాలకు ఎన్నికలు జరుగగా వాటిలో ఒకటి, రెండు మినహా దాదాపు అన్నీ ఏకగ్రీవం అయ్యాయి. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న దృష్ట్యా దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆదేశాల మేరకు సాగు నీటి సంఘాల ఎన్నికల నేపథ్యంలో మండలంలో సజావుగా జరిగేందుకు క్రమశిక్షణతో కూడిన ఎలక్షన్ నిర్వహించడం జరిగిందని స్థానిక నేతలు పేర్కొన్నారు. ఈ ఎన్నికలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు ముందస్తుగా 144 సెక్షన్ అమలు చేసి పోలింగ్ కేంద్రాల వద్ద ప్రతిష్ట పోలీసు బందో బస్తు ఏర్పాటు చేశారు. సిఐ గంగాధర్ ఎస్సై, కాసుల శ్రీనివాసరావు మరియు పోలీస్ సిబ్బందితో కలిసి పర్యవేక్షిస్తూ ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా చూశారు.

శ్రీవారి పాదాల వద్ద శాంతిహోమం, సంప్రోక్షణ

విశాలాంధ్ర-బిట్రగుంట: బోగోలు మండలం తాళ్లూరు రోడ్డు సమీపంలోని శ్రీవారి పాదాల వద్ద శనివారం శాంతి హోమం, ఆలయ సంప్రోక్షణ, అన్నసంతర్పణ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఇటీవల గుడిలోని దేవతా మూర్తుల చిత్రపటాలను ఒక వ్యక్తి దగ్ధం చేయడంతో అపచారంగా భావించిన దేవస్థానం నిర్వాహకులు ఆలయ పూజారి వేదగిరి ఆంజనేయ వరప్రసాదాచార్యులు ఆధ్వర్యంలో శాంతి హోమం, నవగ్రహపూజ, మండపారాధన, అగ్నిదేవతల ప్రతిష్ట, ఆలయ సంప్రోక్షణ చేశారు. అనంతరం విఘ్నేశ్వరుడు, వెంకటేశ్వరస్వామి, శ్రీవారి పాదాల చిత్రపటాలను పున ప్రతిష్టించి అన్న సంతర్పణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశ్వంలో వేళ్లూనికొని ఉన్న సనాతన హిందూ ధర్మాన్ని, నాస్తికులు ఎవరు నాశనం చేయలేరని, చిత్రపటాలను దగ్ధం చేయడం, విగ్రహాలను ధ్వంసం చేయడం వంటి దుశ్చర్యలకు పాల్పడి హిందువులమ నోభావాలు దెబ్బతీసి, వారి సహనాన్ని పరీక్షించవద్దని హెచ్చరించారు. పై కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్న మహిళ భక్తులతో పాటు శ్రీనివాసులురెడ్డి, ప్రసాదరెడ్డి, మాల కొండారెడ్డి, వెంకటేశ్వర్లరెడ్డి, ప్రభాకర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

క్యాన్సర్ హాస్పటల్‌కు 4లక్షలు విరాళం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహింపబడుతున్న రెడ్ క్రాస్ క్యాన్సర్ హాస్పటల్ శనివారం లేట్ చింత లలితమ్మ జ్ఞాపకార్థం దేవల్ల శ్యామల 4 లక్షల రూపాయల చెక్ ను రెడ్ క్రాస్ శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా శాఖ చైర్మన్ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్ర శేఖర్ రెడ్డి కి విరాళముగా అందచేశారు.

మండల సాగునీటి సంఘాల ఎన్నికలు పూర్తి

విశాలాంధ్ర-ముత్తుకూరు: రాష్ట్రవ్యాప్తంగా శనివారం జరిగిన ప్రాదేశిక నియోజకవర్గ సాగునీటి సంఘాల ఎన్నికలలో భాగంగా మండలంలో ఆరు సాగునీటి సంఘాలకు ఎన్నికలు నిర్వహించడం జరిగింది. పైనాపురం సాగునీటి సంఘం అధ్యక్షులుగా ముసునూరు రామ్మోహన్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా చేవూరు పెంచలయ్య, పంటపాలెం సాగునీటి సంఘం అధ్యక్షులుగా మునుకూరు మురళీధర్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా పడాల నర్సారెడ్డి, బ్రహ్మదేవం సాగినీటి సంఘం అధ్యక్షులుగా ఆలూరు విష్ణువర్ధన్ రావు, ఉపాధ్యక్షులుగా సారంగం రమణయ్య, పొట్టింపాడు సాగునీటి సంఘం అధ్యక్షులుగా పార్లపల్లి శ్రీనివాసుల రెడ్డి, ఉపాధ్యక్షులుగా పార్లపల్లి వినయ్ కుమార్ రెడ్డి, పెడతా పోలూరు సాగునీటి సంగం అధ్యక్షులుగా సన్నారెడ్డి సురేష్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా నెలపూడి సుధాకర్, ముత్తుకూరు సాగునీటి సంఘాన్ని ఎన్డీఏ కూటమి లో భాగంగా బిజెపి కి కేటాయించడంతో సాగునీటి సంఘం అధ్యక్షులుగా కాకుటూరు రవీందర్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా దువ్వూరు వివేకానంద రెడ్డి లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆయా సాగునీటి సంఘాల ఎన్నికల రిటర్నింగ్ అధికారులు ప్రకటించారు. అలాగే ప్రతి సాగునీటి సంఘం పరిధిలో అధ్యక్ష ఉపాధ్యక్షులు కాకుండా మరో పది మందిని సభ్యులుగా ఎన్నుకోవడం జరిగిందని అధికారులు తెలిపారు. మండలంలో మొత్తం ఆరు సాగునీటి సంఘాలు ఉండగా ఐదింటిలో తెలుగుదేశం అభ్యర్థులు అధ్యక్ష స్థానాలను కైవసం చేసుకోగా, ఒక్క ముత్తుకూరు సాగునీటి సంఘాన్ని మాత్రం ఎన్డీఏ అలైన్స్ లో భాగంగా బిజెపికి కేటాయించడం జరిగింది. అయితే మండలంలో బిజెపి తొలిసారిగా సాగునీటి సంఘం అధ్యక్షులు పదవి ఒకటి చేజిక్కించుకుంది. ఈ ఎన్నికలకు అధికార పార్టీ నాయకులు రైతులను సమీకరించి తీసుకుని రావడంలో విజయం సాధించారు. అలాగే ఈ ఎన్నికలు ప్రతిపక్ష పార్టీ పాల్గొనక పోవడం విశేషం. అలాగే ఎలాంటి అవాంఛనీ సంఘటన జరగకుండా ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించారు.

చోడవరం ఎర్రమాను చెరువు

సాగునీటి సంఘం అధ్యక్షుని ఎన్నిక ఏకగ్రీవం

విశాలాంధ్ర - జలదంకి: జలదంకి మండలంలోని చోడవరం గ్రామ ఎర్ర మాను చెరువు సాగునీటి సంఘం అధ్యక్షునిగా జాజుల శివరామయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం జరిగిన సాగునీటి సంఘం అధ్యక్ష, ఉపాధ్యక్ష, టీసీలకు ఎన్నిక నిర్వహించగా అధ్యక్షునిగా శివరామయ్య, ఉపాధ్యక్షునిగా యలవల వెంకట శేషయ్య, టీ సీ సభ్యులుగా ఆవుల రేవతి, దేవరపల్లి కొండమ్మ, నేరెళ్ల నరసింహ, నంబూరి వెంకటేశ్వర్ రెడ్డిలు ఏకగ్రీవమయ్యారు. చోడవరం గ్రామ పరిధిలో ఉన్న ఊర చెరువు సాగునీటి సంఘం అధ్యక్షునిగా సురే శ్రీనివాసులు రెడ్డి, ఉపాధ్యక్షులుగా నాగేశ్వరరావు, టిసి మెంబర్లుగా కే వెంకటేశ్వర్లు, జే.మాలాద్రి, ఎస్ .వెంకటేశ్వర్లు రెడ్డి, ఎం మాల్యాద్రిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జాజుల శివ రామయ్య మాట్లాడుతూ తమపై ఎంతో నమ్మకంతో సాగునీటి సంఘం బాధ్యతలు అప్పచెప్పిన ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఎన్నికకు సహకరించి రైతులకు కృతజ్ఞతలు తెలిపారు.

బీద మస్తాన్ రావు శుభాకాంక్షలు తెలిపిన షేక్ సలీమ్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు :బిసిల ఆశాజ్యోతి, జాతీయ బి సి నాయకులు బీద మస్తాన్ రావు యాదవ్ రెండవసారి రాజ్యసభ సభ్యులుగా ఎన్నిక అయిన సందర్భముగా వారికీ నూరుబాషా సంఘము తరపున హార్దిక శుభాకాంక్షలు తెలియ చేస్తూ భవిష్యత్తులో ఇంకా మంచి పదవులు పొందాలని నూరుబాషా సంఘము తరపున ఆశిస్తున్నామని జిల్లా అధ్యక్షులుషేక్ సలీం తెలిపారు.

సాగునీటి సంఘం ఎన్నికలు తెలుగుదేశం దుర్మార్గానికి పరాకాష్ట

మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి

విశాలాంధ్ర-బిట్రగుంట: సాగునీటి సంఘాల ఎన్నికలకు సన్నద్ధం అవుతున్న వైకాపా మండల కన్వీనర్ మద్దిబోయిన వీరరఘును శుక్రవారం రాత్రి 12 గంటల ప్రాంతంలో బిట్రగుంట పోలీసులు పోలీస్ స్టేషనుకు తీసుకుని వెళ్లారు. విషయం తెలుసుకున్న కావలి మాజీ శాసన సభ్యుడు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి హుటాహుటిన బిట్రగుంట పోలీస్ స్టేషనుకు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కొనసాగుతున్న అరాచక పాలనకు నిరసనగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సాగునీటి సంఘాల ఎన్నికలను బహిష్కరించిందన్నారు. అయితే బోగోలులో మాత్రం ఆపార్టీ కన్వీనర్ మదిబోయిన వీరరఘు ఎన్నికలకు ఉపక్రమించారన్నారు. దాంతో అతనిని బిట్రగుంట పోలీసులు అర్ధరాత్రి సమయంలో నిర్బంధించడమే నియోజకవర్గంలో జరుగుతున్న అరాచకాలకు పరాకాష్ట అన్నారు. ఇటువంటి సంఘటనలకు తమ పార్టీ కార్యకర్తలు ఎవరు భయపడరని రాబోవు కాలంలో వీటన్నిటికీ సమాధానం చెప్పుకోవాల్సివస్తుందని హెచ్చరించారు.

ఆర్టీసి చెర్మన్ ను కలిసిన బిజెపి నాయకులు

విశాలాంధ్ర-రాపూరు: భారతీయ జనత పార్టీ సీనియర్ నాయకులు, కిసాన్ మోర్చా జాతీయ ఉపాధ్యక్షు లు, ప్రజా నేత సన్నపురెడ్డీ సురేష్ రెడ్డి నెల్లూరు రీజినల్ ఆర్టీసి చైర్మన్ గా ఎన్నికైనందున మర్యాద పూర్వకంగా కలిసి శాలువా తో పుష్ప గుచ్చంలు మండల మాజీ బిజెపి అధ్యక్షుడు అందజేశారు.

సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణి చేసిన ప్రశాంతి రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: అధికారంలోనికి వచ్చిన ఆరు నెలల వ్యవధిలో అనారోగ్య పీడితులకు 4 సార్లు ముఖ్యమంత్రి సహాయనిధి అందచేసిన ఘనత సిఎం చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. నెల్లూరు మాగుంట లే అవుట్లోని విపిఆర్ నివాసంలో ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి చేతుల మీదుగా బుచ్చిరెడ్డిపాళెం పట్టణానికి చెందిన చంద్రగిరి దేవరాజు 66 వేల 6 వందల 51 రూపాయలు, ఇందుకూరు పేట గ్రామానికి చెందిన కాకాని నీరజ 35 వేలు కోవూరు గ్రామానికి చెందిన పాకం సుజాత 85 వేల 44 రూపాయలు, కొడవలూరు గ్రామ వాసి మారంరెడ్డి కౌసల్యమ్మ 2 లక్షల 2 వేల 483 రూపాయల మొత్తం 3 లక్షల 88 వేల 578 రూపాయలు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు అందుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ కోవూరు నియోజకవర్గ పరిధిలో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఇప్పటి వరకు 28 లక్షల 94 వేల 245 రూపాయల చెక్కులు పంపిణి చేసినట్లు వివరించారు. సిఎంఆర్ ఎఫ్ చెక్కులు అందుకున్న అనారోగ్య పీడితులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో విడవలూరు టిడిపి ఇంచార్జి అడపాల శ్రీధర్ రెడ్డి, యువ నాయకులు బెజవాడ వంశీ రెడ్డి, బుచ్చిరెడ్డి పాళెం టిడిపి ఇంచార్జి అడపాల అనీష్ రెడ్డి పాల్గొన్నారు.

మడమనూరు నీటి సంఘం అధ్యక్షుడిగా నూనె

విశాలాంధ్ర:-మనుబోలు: మనుబోలు మండలం మడమనూరు నీటి సంఘం అధ్యక్షుడిగా నూనె లక్ష్మయ్య యాదవ్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి వేణుగోపాల్ రెడ్డి ధ్రువీకరణ పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నూనె లక్ష్మయ్య యాదవ్ మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా సాగునీటి కోసం ఎన్నో పోరాటాలు చేశామని ముఖ్యంగా బండేపల్లి దేగపూడి కెనాల్ కాలువపై చేసిన పోరాటం ఎన్నటికీ ఎవరు లేనిదని అన్నారు. తాను నీటి సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైనందుకు సహకరించిన ఎమ్మెల్యే సోమిరెడ్డి కి ఏఎంసీ చైర్మన్ గాలి రామకృష్ణ కి గ్రామ రైతులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తన పదవికి వన్నె తెచ్చే విధంగా తాను ముందుకు సాగడం జరుగుతోందని తెలిపారు.

మాజీ సీఎం జగన్ రెడ్డిపై సోమిరెడ్డి ఫైర్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: రైతులకు తీరని ద్రోహం చేసిన జగన్ రెడ్డికి వారి పేరెత్తే అర్హతే లేదని సోమిరెడ్డి ధ్వజమెత్తారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ రైతుల పేరెత్తే అర్హత, హక్కు జగన్మోహన్ రెడ్డికి ఎక్కడిదని ఐదేళ్ల వైసీపీ పాలనలో అన్నదాతలను అధోగతి పాల్జేశారన్నారు. అస్తవ్యస్త నిర్ణయాలతో రైతు ఆత్మహత్యల్లో ఏపీని జాతీయ స్థాయిలో మూడో స్థానానికి తీసుకెళ్లాడన్నారు. మొదటి రెండు స్థానాల్లో కర్ణాటక, మహారాష్ట్ర నిలిస్తే జనాభా ప్రాతిపదికన తీసుకుంటే రైతు ఆత్మహత్యల్లో ఏపీదే అగ్రస్థానంలో వుందన్నారు. కౌలురైతు ఆత్మహత్యల్లోనూ తమిళనాడు తర్వాత స్థానం ఏపీదేనని ఆరోపించారు. జనాభా ప్రాతిపదికన తీసుకుంటే ఇక్కడ కూడా మొదట స్థానం ఆంధ్రప్రదేశ్ దేనన్నారు. వైసీపీ ఐదేళ్లపాలనలో జగన్మోహన్ రెడ్డి సాధించిన ఘనత ఇదేననన్నారు. అన్నదాతల ప్రయోజనాలతోముడిపడిన కీలకమైన వ్యవసాయ శాఖను మూసేశారన్నారు. జగన్మోహన్ రెడ్డి ఒక్క సారి పులివెందులకు వెళ్లి రైతులతో మాట్లాడితే ఐదేళ్లలో వ్యవసాయ రంగానికి చేసిన ద్రోహం తెలుస్తుందన్నారు. మైక్రో ఇరిగేషన్, వ్యవసాయ యాంత్రీకరణ, భూసార పరీక్షలు, సూక్ష్మ పోషకాల పంపిణీ తదితర పథకాల అమలులో రెండు ప్రభుత్వాలకు తేడా అడిగితే రైతులే చెబుతారన్నారు. వ్యవసాయ శాఖతో పాటు కీలక పథకాలను మూలనపెట్టేసిన మీరు రైతుల గురించి మాట్లాడుతారా ఇప్పుడు తమ ప్రభుత్వం రైతుల వద్ద ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లో రైతుల ఖాతాల్లో నగదుజమ చేస్తోందన్నారు. అదే వైసీపీ ప్రభుత్వంలో రైతులకు ఐదారు నెలలు పడిగాపులు తప్పలేదన్నారు. జాతీయ స్థాయిలో రైతుల తలసరి అప్పు రూ74,500గా ఉంటే ఏపీలో వైసీపీ ప్రభుత్వ హయాంలో రూ2.45 లక్షలుగా వుందన్నారు. నీటిపారుదల శాఖకు 2014-19 మధ్య రూ64,800కోట్లు ఖర్చుపెట్టామన్నారు. పెరిగిన ధరల ప్రకారం వైసీపీ ఐదేళ్ల పాలనలో రూ.80 వేల కోట్లు ఖర్చు పెట్టాలి. కానీ రూ.30 వేలు కోట్లు మాత్రమే ఖర్చు పెట్టారు నిధులు తగ్గించేసి నీటి పారుదలశాఖను చంపేశాంన్నారు. తమ ప్రభుత్వ హయాంలో పట్టిసీమ ప్రాజెక్టు ద్వారా గోదావరి నీటిని కృష్ణా డెల్టాకు అందించామన్నారు. తద్వారా కృష్ణా మిగులు జలాలను కరువుపీడిత రాయలసీమకు అందించామన్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో ఇరిగేషన్ ప్రాజెక్టుల పరంగా జగన్మోహన్ రెడ్డి సాధించిన ఘనత ఏమైనా ఉందాఅని అన్నారు. విజన్ 2047ప్రణాళికలో రైతులకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చామన్నారు. జగన్మోహన్రెడ్డి ముఖ్యమంత్రిగా ఏనాడైనా రైతుల మధ్యలోకి వచ్చారా అని వ్యవసాయం గురించి సమీక్ష చేశారా అని అన్నారు. చివరకు జగన్మోహన్రెడ్డి చేసిందేమంటే రైతులు పండించిన ధాన్యంతో రేషన్ బియ్యాన్ని అక్రమంగా విదేశాలకు స్మగ్లింగ్ చేసి ఏ2తో పాటు ఆయన బంధువులు కోట్లు సంపాదించడం మాత్రమే జరిగిందని చంద్రమోహన్ రెడ్డి ఆరోపించారు.

ప్రశాంతంగా ముగిసిన నీటి సంఘం ఎన్నికలు

గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు

విశాలాంధ్ర -మనుబోలు: మనుబోలు మనుబోలు మండలంలోని నీటి సంఘం ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించారు. మండలంలో అన్ని గ్రామాలలో సిఐ శివరామకృష్ణరెడ్డి ఆధ్వర్యంలో గట్టి పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. మండలంలో సాగునీటి ఎన్నికలు సజావుగా సాగాయి మండల కేంద్రమైన మనుబోలు సాగునీటి సంఘ అధ్యక్షుడిగా పచ్చిపాల రామిరెడ్డి ఎన్నికయ్యారు. జట్ల కొండూరు సాగునీటి సంఘ అధ్యక్షుడిగా కోదండరామిరెడ్డి, ఉపాధ్యక్షులుగా విందోటి భాస్కర్ రెడ్డి కొమ్మలపూడి గ్రామ టిడిపి యువ నాయకులు మనెమాల భాస్కర్ రెడ్డి, మనెమాల ఆదినారాయణ రెడ్డి ఆధ్వర్యంలో సాగునీటి సంఘ అధ్యక్షుడిగా శ్రీనివాసులు నాయుడు, ఉపాధ్యక్షులుగా ఉడత హరి యాదవ్, ముద్దు మూడి సాగునీటి సంఘ అధ్యక్షుడుగా మస్తాన్ నాయుడు, కాగితాలపూరు నీటి సంఘం అధ్యక్షుడిగా వేడుచర్ల వెంకటరమణ రెడ్డి, లక్ష్మీ నరసాపురం సాగునీటి సంఘ అధ్యక్షుడిగా మండల టిడిపి ఉపాధ్యక్షులు మధు నాయుడు, వెంకన్నపాలెం సాగునీటి సంఘ అధ్యక్షుడిగా హనుమంత నాయుడు, వడ్లపూడి నీటి సంఘం అధ్యక్షుడిగా రఘురామయ్య, కొలనుకొదురు నీటి సంఘం అధ్యక్షుడిగా కసిరెడ్డి సునీల్ రెడ్డి, మడమనూరు నీటి సంఘం అధ్యక్షుడుగా నూనె లక్ష్మయ్య, బద్దెవోలు నీటి సంఘం అధ్యక్షుడుగా శానంపూడి సురేందర్ రెడ్డి, పిడూరు పాలెం నీటి సంఘం అధ్యక్షుడిగా సూరిశెట్టి సుమన్, కట్టుపల్లి నీటి సంఘం అధ్యక్షులుగా ఎంటర్పాటి మహేంద్ర, ఎన్నికయ్యారు. ఎన్నికైన అభ్యర్థులకు ఎన్నికల అధికారులు ధ్రువీకరణ పత్రాన్ని అందజేశారు. మండల వ్యాప్తంగా సీఐ శివరామకృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో ఎస్సై రాకేష్ సూచనలతో ఏ ఎస్ ఐ లు తిరుపాలు, రవిచంద్ర, పోలీసు సిబ్బంది రమేష్, మణి మాధవ రావు గట్టి పోలీస్ బందోబస్తు మధ్య ఎన్నికలు జరిగాయి.

టెక్ మహీంద్రకు 25 మంది ఎంపిక

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ :ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీలో శనివారం టెక్ మహీంద్రా నిర్వహించిన పూల్ క్యాంపస్ ఇంటర్వ్యూలో 25 మందికి ఉద్యోగ నియామక పత్రాలు పొందేం దుకు అర్హత సాధించారని టెక్నికల్ డైరెక్టర్ డాక్టర్ కె.విజయ శ్రీనివాస్ వెల్లడించారు. ప్రకాశం జిల్లాలోని పలు కాలేజీల నుండి విద్యార్థిని విద్యార్థులు ఈ ఎంపికలకు హాజరయ్యారు. డిగ్రీ విద్యార్థులు కూడా పలువురు హాజరయ్యారు. ఎంపికైన వారు హైదరాబాద్ బ్రాంచి లో టెక్ సపోర్ట్ ఇంజనీర్లు హెూదా తో పని చేయవలసి ఉంటుందని ఆయన తెలిపారు ఏడాదికి 3.5 లక్షల వేతనాన్ని పొందుతారని హెచ్.ఆర్ లు ఖాదర్, నవీన్, హరి, రితిల్ వెల్లడించారు. కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ సి.హెచ్.రవికుమార్, డీన్ డాక్టర్ ఎం.లక్ష్మణరావు,అకడమిక్ ఇన్ చార్జ్ ఎస్.ఎన్.మీరావలి, ఎ.పీ.వో సాహిత్య, సుమలతలు పర్యవేక్షించారు. రిజిస్ట్రేషన్ డెస్క్ ఇన్ చార్జిలుగా ఎన్.మాధవరావు, కోటయ్య డాక్టర్ షరీఫ్,ఎస్. మాధవరావు,బాల బ్రహ్మాచారి జి.ప్రసాద్‌లు వ్యవహరించారు.

చుండి దాదినీడి చెరువు

చైర్మన్‌గా పసుపులేటి జయరాం

వైస్ చైర్మన్ గా కామినేని వీరయ్య.

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: మండలంలోని చుండి దాదినేడు చెరువు సాగునీటి సంఘం ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి.తెలుగుదేశం పార్టీకి చెందిన అమ్మపాలెం గ్రామానికి చెందిన పసుపులేటి. జయరాం చైర్మన్‌గా చుండి గ్రామానికి చెందిన కామినేని. వీరయ్య ను వైస్ చైర్మన్ ఎన్నుకున్నారు.టి. సి మెంబర్లుగా చెరువుపల్లి.మల్లికార్జున మీనుగ.మాల్యాద్రి కల్లగుంట వెంకట నరసింహం, తూమాటి వెంకటేశ్వర్లు, ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మాలకొండ ట్రస్ట్ బోర్డు మాజీ చైర్మన్ చెరువుపల్లి మాల్యాద్రి, చెరువుపల్లి సాంబయ్య, మీనుగ వెంకట్రావు,చెరువుపల్లి హనుమంతురావు, తిరుమల శెట్టి కోటేశ్వరరావు చెరువుపల్లి. అనిల్ తెలుగుదేశం కార్యకర్తలు ఆయకట్టు రైతులు తదితరులు పాల్గొన్నారు.